కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 04, అక్టోబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## కర్ణాటకలో నిలబెట్టుకున్నాం
## తెలంగాణలోనూ
# నిలబెట్టుకుంటాం!

- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నేలకొండపల్లిలో మండల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం



నేలకొండపల్లి, కెరటం న్యూస్

ప్రజలకు ఏం కావాలో.. వాళ్లు ఏం కోరుకుంటున్నారో కాంగ్రెస్ పార్టీకి బాగా తెలుసు.. వారి ఆకాంక్షల కనుగుణంగానే హామీలిస్తాం.. వాటిని అధికారంలోకి వచ్చాక చేసి చూపుతాం.. కర్ణాటక ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి మాట నిలబెట్టుకున్నాం.. తెలంగాణలోనూ అధికారం వచ్చాక ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి మాట నిలబెట్టుకుంటామని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలంలోని సీతారామఫంక్షన్ హాల్లో జరిగిన మండల పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత మండల పర్యటనకు విచ్చేసిన పొంగులేటికి బైక్ ర్యాలీతో ఘనస్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అనేక హామీలిచ్చామని ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నామని తెలిపారు. ఇళ్లు లేని ఎంతోమంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు. ఇప్పుడు కూడా ఆరు గ్యారంటీలు ఇచ్చామని అధికారమొచ్చాక వాటిని అమలు చేసి చూపుతామని పేర్కొన్నారు. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని పార్టీలోని మిగతా 2లో..

## రూ.2.48కోట్ల అభివృద్ధి పనులకు
# శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



ఖమ్మం నగరంలోని పలు డివిజన్లలో రూ.2.48 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో 4వ డివిజ న్ రాజీవ్ నగర్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ.15 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, 34వ డివిజన్ రంగనా యకుల గుట్ట వద్ద మున్సిపల్ సాధారణ నిధులు రూ.63. 99 లక్షలతో నిర్మించిన కొండా లక్ష్మణ్ బాపూజీ పార్క్ ప్రారంభోత్సవం, స్పోర్ట్స్ కిట్స్, టీ షర్ట్స్ లను పంపిణీ, 30వ డివిజన్ సుందరయ్య నగర్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ.30లక్షల నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, ఎస్డిఎఫ్ నిధులు రూ.90లక్షలతో నిర్మించ నున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, 51, 52వ డివిజన్ సరిత క్లినిక్ సెంటర్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ.50లక్షలతో నిర్మించనున్న మిగతా 2లో..



## డబుల్ బెడ్ రూం ఇండ్లు అడిగినందుకు
# పేదలపై ప్రతాపం

- వైఎస్సార్ కాలనీకి వెళ్లిన వారిని వెంబడించి కొట్టించిన మంత్రి అనుచరులు
- నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావేద్ ఆరోపణ

2లో..

# 5శాతం పీఆర్సీ దారుణం

- ఎంప్లాయ్ ఫ్రెండ్లీ గవర్నమెంట్ అంటే ఇదేనా?
- ఇదేనా ఉద్యోగులను ఉద్యోగులను కడుపులో పెట్టుకునే చూసుకునే విధానం
- సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఫైర్

వనం నాగయ్య, కెరటం న్యూస్

దేశంలోనే ధనిక రాష్ట్రంలో ఏమిటి దారుణం వెంటనే 20 శాతం ఐఆర్ ప్రకటించాలి. పెండింగ్లో ఉన్న మూడు డీఎల్లో రెండు డిఏలు వెంటనే క్లియర్ చేయాలి. ఏడాదిగా పెండింగ్లో ఉన్న ఉద్యోగుల మెడికల్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పే రివిజన్ కమిషన్ ఏర్పాట్లు స్వాగతిస్తున్నాము. అయితే ఈ విధానంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి పూర్తిగా ఖండిస్తున్నాను. ఏడాది పిఆర్సి గడువు ముగిసింది. సాధారణంగా పిఆర్సి గడువు ముగియడానికి ఆరు నెలల ముందే కమిటీని ఏర్పాటు చేసి నివేదిక తెప్పించాల్సి ఉంటుంది. గడువు ముగిసిన మూడు నెలల తర్వాత పిఆర్సి కమిటీలు ఏర్పాటు చేయడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని స్పష్టం చేస్తోంది. గడువు ముగిసిన తర్వాత ఎన్నికల ముందు ప్రకటించిన ఐఆర్ దారుణంగా ఉంది. తెలుగు రాష్ట్రాల చరిత్రలోనే ఈఐఆర్ను ఉద్యోగులు ఎన్నడు చూడలేదు. ఐదేళ్లకోసారి ఏర్పాటు చేసే పిఆర్సిలో ఈ శాతం దారుణంగా ఉంది. గత ఐదేళ్లలో పెరిగిన ధరలకు ప్రకటించిన ఐఆర్కు మిగతా 2లో..



## కర్ణాటకలో నిలబెట్టుకున్నాం

# తెలంగాణలోనూ నిలబెట్టుకుంటాం!



(మొదటిపేజీ తరువాయి..)

ప్రతి నాయకుడికి, కార్యకర్తకు మంచి భవిష్యత్తు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇంకో ఆరవై రోజులు కష్టపడి పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకువస్తే తమతో పాటు తమను నమ్ముకున్న ప్రతిఒక్కరికి న్యాయం జరుగుతుందని సూచించారు. సోనియమ్మ ప్రకటించిన ఆరుగ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత ప్రతిఒక్క కార్యకర్తపై ఉందని తెలిపారు. ఈ సమావేశంలో పొంగులేటితో పాటు పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ లు బచ్చలకూర జ్యోతి, కోంద్రు విజయలక్ష్మి, రామకృష్ణ, మాగి పుల్లయ్య, ఈపూరి సుజాత, ఎంపీటీసీ లు ఉసిరికాయల లక్ష్మయ్య, కట్టెకోల సుధాకర్, మాజీ జెడ్పీటీసీ లు మీసా ముత్తయ్య, కుక్కల హనుమంతరావు, సీనియర్ నాయకులు చాగంటి నారాయణ, ఆరెకట్ల గురవయ్య, దండా సత్యనారాయణ, మాజీ సర్పంచ్ లక్కం ఏడుకొండలు, వార్డు మెంబర్లు బుజ్జిమళ్ల హైమవతి, నిమ్మగడ్డ గౌరీ, పి. నాగిరెడ్డి, వాకా బేబి, చిదుముల మానస, చిలకల సీతారావమ్మ, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, చెర్వు స్వర్ణ, వాకా శ్రీనాథ్, మామిడి వెంకన్న, జాన్ రెడ్డి, రాయపూడి నారాయణ రావు, శ్రీను, ముక్కంటి, కన్నయ్య, రామరావు, మోహన్ రెడ్డి, లక్ష్మినారాయణ, శ్రీనివాసరావు, సైదులు, వాసు, కన్నా రెడ్డి, ఖాజా తదితరులు ఉన్నారు.

## రూ.2.48కోట్ల అభివృద్ధి పనులకు

# శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

(మొదటిపేజీ తరువాయి..)



సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో ఇప్పటికే అన్ని రోడ్లు, కాల్వలు పూర్తి చేయ డం జరిగిందని, ఇంకా మిగిలి ఉన్న అరకొర పనులు కూడా పూర్తి చేస్తామని చెప్పారు. మురికికూపంలా వున్న గోల్లపాడు చానల్ ని సుందరంగా చేశామ న్నారు. గోల్లపాడు చానల్ లో 10 పార్కులు ఏర్పాటు చేసి, తెలంగాణ వైతాళికుల పేర్లు పెట్టామన్నారు. 11 కి.మీ. మేర గోల్లపాడు చానల్ అద్భుతంగా తీర్చిదిద్దామన్నాం ౕు. రూ. 106 కోట్ల ఖర్చుతో అండర్ డ్రైనేజి, ప్రకాష్ నగర్ దగ్గర ఎస్టిపి నిర్మించి, మురుగునీటిని ట్రీట్ చేసి, మున్నేరులో వదులుతున్నట్లు అన్నారు. యువత ఫిట్‌గా వుండాలనే ప్రభుత్వ సంకల్పంతో పల్లెల్లో, పట్టణాల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుచేశామన్నారు. క్రీడా ప్రాంగణాలను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. గొంగళిపురుగులా వున్న ఖమ్మాన్ని సీతాకోకచిలుకలా మార్చామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో 606 తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అర ఎకరం నుండి రెండు ఎకరాల స్థలాల్లో వసతులతో ఏర్పాటుచేసినట్లు, దీనితో ఓపెన్ స్థలాల రక్షణతో పాటు ప్రజలకు ఎంతో ఉపయోగమైన పార్కులు, క్రీడా ప్రాంగణాల ఏర్పాటు జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడా ప్రాంగణాలకు కిట్ల పంపిణి జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కిట్లలో 75 టీ షర్ట్స్, క్రికెట్ పూర్తి కిట్, వాలీబాల్, నెట్స్, జిమ్పరికరాలు, స్కిప్పింగ్ తదితరాలు వున్నట్లు ఆయన అన్నారు. వార్డ్ స్థాయిలో ప్రతిభ వున్న పిల్లలను ప్రోత్సహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్ లు దండా జ్యోతి రెడ్డి, ముక్కాల కమల, బుర్రి వెంకట్ కుమార్, రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, పసుమర్తి రాం మోహన్, అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్లు అడిగిదుకు

# పేదలపై ప్రతాపం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



డబుల్ బెడ్ రూం ఇండ్లు అడిగినందుకు పేదలపై మంత్రి అనుచరులు ప్రతాపం చూపారని కాంగ్రెస్ నేత, టీపీసీసీ సభ్యులు మహ్మద్ జావేద్ ఆరోపించారు. వైఎస్ఆర్ కాలనీ జరిగిన ఘటనపై జావేద్ మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో వైఎస్ఆర్ కాలనీలో 5000ఇచ్చిన ఇళ్ల పట్టాలు ఇచ్చారని ఆ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్‌గా ఎన్నికైన సైదులు నాయక్ పై కక్ష సాధింపు చర్యలలో భాగంగా మంత్రి మంగళవారం ఇళ్ల పట్టాల పంపిణీ లో అవకతవకలు జరిపి మాకు న్యాయం జరిగేలా చేయాలని ప్రాధేయ పడుతున్న కార్పొరేటర్ పై మరియు పేద ఎస్సీఎస్టీ మహిళలపై రౌడీ మూకలతో, అధికారాన్ని అడ్డపెట్టుకుని పోలీసులతో దౌర్జన్యానికి ఒడికట్టారని వారి ఆటలు ఇక ముందు సాగవని ఖమ్మం నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని మహ్మద్ జావేద్ హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాల ప్రారంభోవత్సవం మరియు డబుల్ బెడ్రూమ్ ఇల్లు కేటాఇన్చడంలో స్థానిక 8వ డివిజన్ పై యస్ ఆర్ నగర్ కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్కు ఎటువంటి సమాచారం లేకుండా జిల్లా మంత్రి మరియు ఆధికారులు హడావిడి కార్యక్రమం చేపట్టారు. పాఠశాల ఏర్పాటుకు సంబందించిన విద్య శాఖ అధికారి పిలవగా అక్కడికి వెళ్లిన వారిపై దుర్భాషలాడి. డబుల్ బెడ్రూమ్ ఇల్లు అర్హత కల్గిన వ్యక్తులుకు కాకుండా సంబందించిన పార్టీ వారికీ కేటాయించారు. ఇది ఏమిటీ అని ప్రశ్నించిన కార్పొరేటర్ గారి మీద మంత్రి అనుచరులు, పోలీస్ యాత్రంగం దౌర్జన్యానికి పాల్పడి, దాడికి దిగారు. అర్హులు కల్గిన వారికి డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలి అని, వారికీ న్యాయం చెయ్యాలని కార్పొరేటర్ ధర్నాకు కూచున్నారు. ప్రజాస్వామ్య భారత దేశంలో న్యాయం కోసం, ప్రజలు ప్రశ్నిస్తే, అధికార దాహంతో జిల్లా మంత్రి, పోలీస్ ఆదికారులను అడ్డుపెట్టుకొని దాడికి పోల్పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనంతరం బాధితులు జ్యోతి, కం దుల బుచ్చి బాబు, రమా, సోనీ లు మాట్లా డుతూ రక్షణ కల్పించాల్సిన పోలీసులు సైతం మంత్రి ఆదేశాలతో పేద ప్రజలపై విచక్షణా రహితంగా వ్యవరించారని పాత్రికేయుల ముందు వాపోయారు. ఈ ప్రెస్‌మీట్‌లో కార్పొరేటర్లు డుద్దుకూరి వెంకటేశ్వర్లు, మలీదు వెంకటేశ్వర్లు, రఫేదా బేగం, పల్లెబోయిన భారతి చంద్రం, మిక్కిలినేని మంజుల నరేందర్, కొప్పెర సరితఉపేందర్,జిల్లా మైనారిటీ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, ముస్తఫా,ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, స్వరూప, కొత్తపల్లి పుష్ప, నగర సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర ఐఎన్ టీయూసీ అద్యక్షులు నరాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 5శాతం పీఆర్‌సీ

# దారుణం

(మొదటిపేజీ తరువాయి..)

ఏమాత్రం లేదు. ధనిక రాష్ట్రం, దేశంలోనే అత్యధిక వేతనాలు, ఉద్యోగులను కడుపులో పెట్టుకొని చూసుకుంటామనే సీఎం ఈ తరహా ప్రకటన చేయడం నిరాశకు గురి చేసింది. రాష్ట్రంలోని సుమారు 2.75 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు, 2 లక్షల మంది పెన్షనర్లు ఆశ్చర్యానికి గురయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించిన ఐఅర్ సవరించాలి. 20శాతం ఐఆర్ వెంటనే ప్రకటించాలి. పెండింగ్‌లో ఉన్న మూడు డిఏల్లో రెండింటిని వెంటనే క్లియర్ చేయాలి. ఏడాది కాలంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలి.



# ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లకు కమీషన్ పెంపు

- ఒక్కో సిలిండర్ పై అదనంగా రూ. 7.23 పైసలు చెల్లింపు
- ఎంపీ వద్దిరాజు చొరవతో ఇటీవలే కేంద్ర మంత్రిని కలిసిన డీలర్లు
- నాలుగేళ్ల ఎదురు చూపులకు దక్కిన ఫలితం
- అర్ధరాత్రి నుంచే అమల్లోకి వచ్చిన కమీషన్ పెంపు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఎల్పీజీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. గడిచిన నాలుగేళ్లుగా దేశ వ్యాప్తంగా డిస్ట్రిబ్యూటర్లు ఎదురు చూస్తున్న కమీషన్ పెంపుదలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఒక్కో సిలిండర్ పై ఇప్పుడిస్తున్న దానికి అదనంగా రూ. 7.23 పైసలు కమీషన్ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం మంగళవారం అర్ధరాత్రి నుంచే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్ని గ్యాస్ కంపెనీల అధికారులకు ఆదేశాలు వెలువడ్డాయి. కమీషన్ పెంపు వల్ల ఒక్కో డిస్ట్రిబ్యూటర్ కు అదనంగా రూ. 1 లక్ష రూపాయల మేర లబ్ధి చేకూరనుంది.

ఇటీవలి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల సందర్భంగా రాజ్యసభ ఎంపీ, పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఢిల్లీలో కేంద్ర మంత్రి హరిదీప్ సింగ్ పూరిని కలిసి, తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఆ సందర్భంగా నాలుగేళ్లుగా డీలర్లు ఎదుర్కొంటున్న కమీషన్ సమస్యను ఎంపీ రవిచంద్ర కేంద్ర మంత్రికి వివరించారు. అంతకు ముందు ఇదే విషయాన్ని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ రమేష్ బిధూరి దృష్టికి కూడా ఆయన పలుమార్లు తీసుకెళ్లారు. ఆ విజ్ఞప్తుల ఫలితంగానే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల సంఘం ప్రకటించింది. ఈ సందర్భంగా అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షుడు కె. జగన్ మోహన్ రెడ్డి, ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు సుమన శేఖర్, మాజీ అధ్యక్షుడు మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, నాగసాయి శేఖర్ లు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, డిస్ట్రిబ్యూటర్లకు మేలు చేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సహకరించిన ఇతర ఎంపీలకు వారు ధన్యవాదాలు ప్రకటించారు.



## గృహలక్ష్మీ మంజూరు పత్రాలను అందించిన జడ్పీ చైర్మన్ లింగాల

### పాల్గొన్న రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అని, పేదల కల సాకారం చేసే ఆపద్బాంధవుడని జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు అన్నారు.మధిర రెడ్డి గార్డెన్స్ లో మధిర మున్సిపాలిటీ మరియు మధిర మండల లబ్ధిదారులకు గృహలక్ష్మీ పథకం క్రింద మంజూరైన మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఎర్రుపాలెం మండల లబ్ధిదారులకు ఎర్రుపాలెం రైతువేదికలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ కమల్ రాజు మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల్లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందన్నారు.ఎన్నో ఏండ్ల నాటి పేదల కలలను సీఎం కేసీఆర్ సాకారం చేశారని, పేదలకు స్థలాలు క్రమబద్ధీకరణ చేయడం గొప్ప విషయమని చెప్పారు.పేదలకు పట్టాలు ఇవ్వడంతో వారిలో ధైర్యం పెరిగిందన్నారు. దీంతో పాటు సొంత జాగా ఉన్న పేదలకు గృహలక్ష్మి పథకంతో పేద, మధ్యతరగతి ప్రజలకు సొంత ఇంటి కలను సీఎం కేసీఆర్ నెరవేర్చారు చెప్పారు. ప్రభుత్వ భూముల్లో ఆక్రమణ చేసుకుని ఇళ్లు నిర్మించుకున్న పేదలకు ఆ స్థలం వారికే చెందే విధంగా ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందన్నారు.వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ను కాపాడుకొని మధిర నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని కోరారు.



## వరపర్ల ప్రమోద్ కి నివాళి అర్పించిన బాణోత్ మదన్ లాల్

వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

వైరా మున్సిపాలిటీ పరిధిలో 1 వార్డు లో ఇటీవల రోడ్డు ప్రమాదం గాయపడిన వరపర్ల ప్రమొద్ మరణించిన విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గం బీఆర్ యస్ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ బిసి కాలనీ వెళ్ళి ప్రమొద్ భౌతిక ఖాయం వద్ద పూల మాల వేసి నివాళి అర్పించారు.అనంతరం ప్రమోద్ కుటుంబ సభ్యులను మదన్ లాల్ పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో బీఆర్ యస్ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి, మరికంటి శివ, పాములు వెంకటేశ్వర్లు, మాది నేని ప్రసాద్,అప్పం సురేష్,పుప్పల అనంతరమయ్య, సరిపుడి కోటేశ్వరరావు, ముల దుర్గా ప్రసాద్, అదురి ప్రేమ్ కుమార్, బత్తుల వెంకటేష్, తదితరులు ఉన్నారు.



## డిగ్రీ పీజీ స్కానింగ్ మూల్యాంకన వ్యవస్థను రద్దు చేయాలి



ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

కళాశాల ప్రిన్సిపాల్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. పిడిఎస్యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అటామాస్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు అనేక ఇబ్బంది పడతా ఉన్నారు స్కాలర్షిప్స్ దాకా విద్యార్థులు ఇబ్బందులకు గురైన పరిస్థితి కనపడుతుంది తెలంగాణ రాష్ట్ర ఏర్పడి పది సంవత్సరాలు కావస్తున్న పేద విద్యార్థులు చదువుకుంటున్న విద్యాలయాలు సరిగా గదులు లేక సిబ్బందికి పైన పరిస్థితి కనపడుతూ ఉంది స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షమే విడుదల చేయాలని అనేక సమస్యలు విద్యార్థులు ఎదుర్కొంటా ఉన్నారు ఈ సమస్యను పరిష్కరించాలని వారు అన్నారు. ఎస్ ఎన్ ఆర్ బిజీ ఎన్ ఆర్ కళాశాలలో ఇటీవల జరిగిన పరిస్కల్లో అనేక గందరగోళాలు జరిగాయి స్కానింగ్ పద్ధతి ద్వారా జరిగిన మూల్యాంకనం లో అనేక అవకతవకలు జరిగి సెమిస్టర్ పరీక్షలల్లో 70శాతం విధ్యార్థులు ఫెయిల్ అవ్వడం జరిగింది దీని మూలాన విధ్యార్థులు తీవ్ర మనవేదనకు గురవుతున్నారు కావున పాత పద్ధతిలో మూల్యాంకన పద్ధతి కొనసాగించాలని పి డి ఎస్ యు కళాశాల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ ఎన్ ఆర్ బి జె ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జకిరుల్ల కి వినతి పత్రం అందిచడం జరిగింది అదేవిధంగా కళాశాల తరగతి గదులు పరిశుభ్రంగా లేవని సరైన పర్యవేక్షణ వుండాలని ప్రిన్సిపల్ కి వివరించడం జరిగిందిఈ సమస్యలు పరిష్కరించకపోతే పిడిఎస్యు.ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాలను హెచ్చరిక జారిచేస్తుంది. కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపధ్యక్షులు క్రాంతి, సంపత్,మోహన్, వీరు ఓం ప్రకాష్ మణికంఠ పాల్గొన్నారు.



## ముస్లింల సమస్యపై వెంటనే స్పందించిన పొంగులేటి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

నేలకొండపల్లి మండలంలోని చెరువు మాదారం గ్రామంలోని ముస్లిం సోదరుల ఖబరస్తన్ లో పెద్ద గుంటలు ఉండి వర్షపు నీరు నిలువ ఉండటమే కాక చనిపోయిన ముస్లిం ల అంతక్రియలకు ఇబ్బందిగా ఉన్న విషయం గ్రామస్థుల ద్వారా తెలుసుకున్న అన్వర్ ఫౌండేషన్ చైర్మన్ జిలానీ గారు చెరువు మాధారం ముస్లిం సోదరుల తో కలసి మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి ఖబ్రస్తాన్ కు 500 ట్రక్కుల మట్టి తోలించమని , ముస్లిం ల కొరకు ఒక షాదీఖానా కావాలని అడిగిన వెంటనే స్పందించి రెండు రోజులలో ఖబరస్తాన్ లో మట్టి ఫిల్లింగ్ చేపిస్తానని, వచ్చేది ఇందిరమ్మ రాజ్యం అని మన ప్రభుత్వము వచ్చిన వెంటనే షాదీఖానా కట్టిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా శ్రీనన్న కు కమిటీ సభ్యులు సుభాని , రియాజ్, ఖలీల్,ఇంతియాజ్ తదితర ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు.

# నిగ్గదీస్తే దాడి చేస్తారా..!

**పోలీసులా..? గులాబీ కార్యకర్తలా..??**

**కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పై దాడి హేయం**

**ఘటనకు మంత్రి పువ్వాడ పూర్తి బాధ్యత వహించాలి**

**విచారణ జరిపించి అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పించాలి**

**తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

వైఎస్సార్ కాలనీలో అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించలేదని నిలదీసిన వారిపై మంత్రి పువ్వాడ అనుచరులు, పోలీసులు దాడి చేయడాన్ని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖండించారు. జాబితాలో ఉన్న కొంతమంది అర్హుల పేర్లను మాయం చేశారని ఆరోపిస్తూ స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్, కొంతమంది దళిత, గిరిజన మహిళలు, యువకులు, స్థానికులు మంత్రి అజయ్ ని నిగ్గదీస్తే వారి పై దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పోలీసులు గులాబీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. నిరసనకారులపై దాడి చేసి తీవ్రంగా గాయపరచడమే కాకుండా తిరిగి వారిపైనే కేసులను పెట్టడం సమంజసం కాదని తెలిపారు. ప్రొటోకాల్ ప్రకారం కనీసం స్థానిక కాంగ్రెస్ కార్పొరేటర్కు సమాచారం ఇవ్వక పోవడం దారుణమన్నారు. ఆరోపణలకు వివరణ ఇవ్వాల్సింది పోయి నిగ్గదీసిన వారిపై దాడి చేయడం భావ్యం కాదని పేర్కొన్నారు. ఈ ఘటనకు మంత్రి పూర్తి బాధ్యత వహిస్తూ.. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. విచారణ చేయించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పించాలని, లేని పక్షంలో ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. అదే విధంగా తమ పార్టీ నేతలు, స్థానికులపై అక్రమంగా పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## వైరా మున్సిపాలిటీలో పారిశుధ్యం

# మెరుగు పర్చాలి

**అభివృద్ధి పనులు అధికారులు పర్యవేక్షణలో జరగాలి**

**: మాజీ ఎంపిపి బొంతు సమత**

వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

వైరా మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం మరింత మెరుగు పర్చాలి అని, అభివృద్ధి పనులు అధికారులు పర్యవేక్షణలో జరగాలి అని మాజీ ఎంపిపి, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు సమత డిమాండ్ చేశారు.మంగళవారం వైరా బోడేపూడి భవన్ లో జరిగిన సుందరయ్య నగర్ సిపిఎం శాఖ సభ్యుల సమావేశంలో సమత మాట్లాడుతూ పారిశుధ్యం సక్రమంగా లేకపోవడంతో విష జ్వరాలు పెరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు, అభివృద్ధి పనులు అధికారులు పర్యవేక్షణలో జరగకపోవడం తో నాణ్యత ప్రమాణాలు లేకుండా పోతున్నాయి అని, ఒక్క ప్రాంతంలో మజూరు అయిన పనులు అక్కడ కాకుండా అధికార పార్టీ నాయకులు ఒత్తిడి మేరకు ఇతర ప్రాంతాల లో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుంది అని అన్నారు మరోవైపు వీధి కుక్కలు పెరిగి రోడ్లు పై ప్రజలు నడిచే పరిస్థితి లేకుండా పోయింది అని అన్నారు , మున్సిపాలిటీ పరిధిలో సమస్యలు పరిష్కారం చేయకపోతే ఆందోళన చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం సుందరయ్య నగర్ శాఖ కార్యదర్శులు మందడపు రామారావు, తోట కృష్ణవేణి,మల్లెంపాటి ప్రసాద్, నారికొండ అమరేంద్ర,రుద్రాక్షల నర్సింహ చారి, నారాయణరెడ్డి, మాదినేని రజినీ,వేదగిరి కళావతి, కంసాని మల్లిక, తోట పద్మావతి, ఆదిలక్ష్మి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ల ప్రయోజనం కోసమే ..

# నాగపూర్ టు అమరావతి హైవే

**- నాగపూర్ టు అమరావతి నేషనల్ అలైన్మెంట్ మార్చాలి.**

**- రైతుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా మోడీ శంకుస్థాపన చేయడం సిగ్గుచేటు**

**- ఆర్డీవో ఆఫీస్ ఎదుట భూ నిర్వాసిత జేఏసీ ధర్నా**

**- సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా**



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

నాగపూర్ టు అమరావతి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ను కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మాత్రం వేస్తున్నారని సామాన్యులకి ఈ రోడ్డు వల్ల ఎటువంటి ఉపయోగం లేదని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం భూ నిర్వాసిత జేఏసీ ఆధ్వర్యంలో ఎకపక్షంగా నరేంద్ర మోడీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టడానికి వ్యతిరేకంగా ఖమ్మం ఆర్డీవో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాసిత జేఏసీ కన్వీనర్ తక్కెళ్ళపాటి భద్రయ్య అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రజలకి సామాన్యులకి 3 ఎటువంటి ఉపయోగం లేకుండా ఆదాని వ్యాపార అవసరాల కోసం ఈ హైవేని నిర్మిస్తున్నారని వారన్నారు. రైతులు ప్రజలు అనేకమంది మేధావులు ఈ రోడ్డు అలైన్మెంట్ మార్చాలని అనేక సందర్భాల్లో చెబుతున్న వారి యొక్క అభిప్రాయాలను పరిణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఖమ్మం జిల్లాలో ఈ రోడ్డుకి ప్రత్యామ్నాయంగా కొరవి టు కోదాడ రోడ్డును పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. నాగపూర్ టు అమరావతి నేషనల్ హైవే అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు. అదే విధంగా తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ భూ సేకరణ పూర్తికాకుండా రైతులకు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా హైవే శంకుస్థాపన చేయటం ప్రధానమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలాంటి తప్పులు చేయటం ఎంతవరకు సబబు వన్నారు. ఈ హైవే శంకుస్థాపన చూస్తుంటే వధువు వరుడు లేకుండా పెళ్లి చేయటం లా ఉందని ఎద్దేవా చేశారు. ఆర్డీవో నుండి అవార్డు కాపీలు



తీసుకోకుండా ఎటువంటి నోటీసులు తీసుకోవద్దని బాధిత రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాదిని రమేష్, సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నవీన్ రెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ కె వి ఏ మీరా సాహెబ్, వాసిరెడ్డి వరప్రసాద్, భూనిర్వశిత జేఏసీ నాయకులు వేములపల్లి సుధీర్, మందనపు రవీంద్ర, ప్రతాపనేని వెంకటేశ్వర్లు,నాగండ్ల శ్రీధర్, వేముల సతీష్, పెంట్యాల వెంకటేశ్వర్లు, పుల్లయ్య, భోజట్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి హరీష్ రావు దృష్టికి

# ఉద్యోగుల సమస్యలు

**టీ ఎన్ జీ ఓ రాష్ట్ర నాయకత్వం వినతి**

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

టీ ఎన్ జీ ఓ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్ అన్న జగదీశ్వర్ సారథ్యంలో మంత్రి వర్యులు హరీష్ రావుని కలవడం జరిగింది. సీ ఎం నిర్ణయంపై ఉద్యోగుల్లో, పలు జిల్లాల నాయకత్వం తీవ్ర అసంతృప్తి తో ఉన్నారని, ఉద్యోగ సంఘాలను సంప్రదించకుండా ఐ.ఆర్ ప్రకటించటం పట్ల ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి తో ఉన్నారని ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకొని వెళ్ళినారు. సానుకూలంగా స్పందించిన మంత్రి హరీష్ రావు ఈహెచ్ ఎస్ స్కీంతోపాటు 2 డీఏలు కూడా ప్రకటిస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ తో చర్చించి ఐఆర్ పెంపు విషయమై పునరాలోచన చేస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. ఉద్యోగులు సమన్వయం పాటించాలని కోరారు. తదుపరి రాజేందర్ మాట్లాడుతూ ఐఆర్ ప్రకటనపై ముఖ్యమంత్రి ని కలిసి పునః సమీక్ష చేయవలసిందిగా కోరుతామని ఉద్యోగులు ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి విక్రమ్ రెడ్డి, గజ్వేల్ తాలూకా అధ్యక్షులు లింగం, సిద్దిపేట యూనిట్ కార్యదర్శి బండారి పవన్ కుమార్, నీటిపారుదల శాఖ సిద్దిపేట జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, శ్రీనివాస్, ప్రవీణ్, వేణు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 3, కెరటం న్యూస్




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు సంబందించి చెక్కులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం విడివోస్ కాలనిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మీ/షాది ముభారక్ కు సంబంధించి చెక్కులను 68 మంది లబ్ధిదారులకు, బిసి లకు ఆర్థిక సహాయంకు గాను, 42 మంది లబ్ధిదారులకు, మైనార్టీ లకు ఆర్థిక చేయూత క్రింద 26 మంది లబ్ధిదారులకు, మొత్తంగా రూ.1.36 కోట్ల విలువైన చెక్కులను మంత్రి స్వయంగా లబ్దిదారులకు పంపిణి చేశారు. పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు ఈ క్యాంపు కార్యాలయంలో అందించడం జరిగిందన్నారు. వందల కోట్ల రూపాయలు ఈ వేదిక ద్వారా అందించడం చాలా సంతోషంగా ఉందని ఇది నాకు దేవాలయం తో సమానమని మంత్రి అన్నారు. పేద ప్రజల అభ్యున్నతిని కాంక్షించి, పేదలందరు తన కాళ్ళ మీద తాము ఎదగాలని తమకు చేతనైన వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాన్ని ఆర్థికంగా ఉన్నత స్థితికి తీసుకెళ్లేందుకు అందిస్తున్న ఈ పథకాల ద్వారా ఆర్థిక సాయం అందుకున్న వారందరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఇదే క్యాంపు కార్యాలయం నుండి పేద ఇంటి ఆడపిల్లల పెళ్లి చేసిన తల్లిదండ్రులకు ఇప్పటి వరకు నియోజకవర్గ





వ్యాప్తంగా 8,733 మందికి గాను రూ. 82.41 కోట్ల రూపాయలు పంపిణి చేయడం జరిగిందన్నారు. వివిధ చికిత్సలు చేసుకుని సిఎల్ఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్న 5,124 చెక్కులను గాను రూ. 20.48 కోట్లు పంపిణి చేయడం జరిగిందన్నారు. దీనితో పాటు ప్రభుత్వం అందిస్తున్న అనేక పథకాల పంపిణికి ఇది వేదిక అయిందని ఆయన తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు మంత్రి ఏర్పాటు చేసిన భోజనాలను నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించి వారికి స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, రఘునాధపాలెం జెడ్పిటిసి ఎం. ప్రియాంక, నగర కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.




# గృహలక్ష్మీ మంజూరు పత్రాలను పంపిణీ చేసిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

## పాల్గొన్న రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు

బోనకల్, కెరటం న్యూస్

సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అని, పేదల కల సాకారం చేసే ఆపద్బాంధవుడని జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు బోనకల్ మండల లబ్ధిదారులకు గృహలక్ష్మీ పథకం క్రింద మంజూరైన మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం బోనకల్ మండల లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ కమల్ రాజు గారు మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల్లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. ఎన్నో ఏండ్ల నాటి పేదల కలలను సీఎం కేసీఆర్ సాకారం చేశారని, పేదలకు స్థలాలు క్రమబద్ధీకరణ చేయడం గొప్ప విషయమని చెప్పారు. పేదలకు పట్టాలు ఇవ్వడంతో వారిలో ధైర్యం పెరిగిందన్నారు. దీంతో పాటు సొంత జాగా ఉన్న పేదలకు గృహలక్ష్మి పథకంతో పేద, మధ్యతరగతి ప్రజలకు సొంత ఇంటి కలను సీఎం కేసీఆర్ నెరవేర్చారు చెప్పారు. ప్రభుత్వ భూముల్లో ఆక్రమణ చేసుకుని ఇళ్లు నిర్మించుకున్న పేదలకు ఆ స్థలం వారికే చెందే విధంగా ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ను కాపాడుకొని మధిర నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని కోరారు. ఈకార్యక్రమం లో గోవిందపురం గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్తరపు వెంకటి, మధిర ఏఎంసీ డైరెక్టర్ కంచర్ల బాబు, ఇరుగు సురేష్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# గృహలక్ష్మి పథకం అని కొత్త నాటకానికి తెర తీసిన కేసిఆర్

## వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి

ఎర్రుపాలెం, కెరటం న్యూస్

ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభూత్వం నాలుగు నర సంవత్సరాల క్రితం ఎలక్షన్ల మేనిఫెస్టోలో గృహ నిర్మాణానికి మూడు లక్షల ఇస్తా అని చెప్పి ఇవ్వకుండా ఎలక్షన్ ముందు ఇవ్వడంలో మతలబు ఏంటి అని ప్రశ్నించారు.. ఆర్భాటంగా ఇస్తున్నారు ఇవి వచ్చేవేనా? హౌసింగ్ డిపార్ట్మెంట్ లేకుండా చేశారు ఈ గృహలక్ష్మి ఇళ్ల డబ్బులు ఎవరు ఇస్తారు.. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఐదు లక్షలతో ఇల్లు ఇస్తామని ప్రకటన వెలువడిన వెంటనే అది తట్టుకోలేక తూతూ మంత్రంగా ఈరోజు గృహలక్ష్మీ పేరుతో పత్రాలు మంజూరు చేశారు.. అవి ఇంట్లో ఫ్రేమ్ కట్టించుకోవటానికి తప్ప దేనికి ఉపయోగపడవు, గృహలక్ష్మి ఇల్లు ఒక్కొక్క మండలానికి 3,000 మంది అప్లై చేసుకుంటే 466 ఇల్లు ఇచ్చి మమ అనిపించారు, కాంగ్రెస్ ప్రభుత్వంలో అడిగిన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చామని నేటికి ఏ ఊరు వెళ్ళిన ఇందిరమ్మ ఇల్లే కనిపిస్తాయి అని అన్నారు. ఇప్పుడు ఎలక్షన్ ముందు ఆర్భాటంగా ఎలా మంజూరు పత్రాలు ఇస్తారని కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రశ్నించారు. ఇది కేవలం ఎలక్షన్ల కోసం కేసీఆర్ ఆడుతున్న నాటకం అని అన్నారు.

# వచ్చే ఎన్నికల్లో .. కాంగ్రెస్‌దే అధికారం



## రామసహాయం మాధవి రెడ్డి

తిరుమలాయపాలెం, కెరటం న్యూస్

ఏఐసీసీ మరియు టీపీసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మరియు కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి ఆదేశాలతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గ వ్యాపితంగా గడప గడప కు కాంగ్రెస్ గారెంటీ కార్డుల కార్యక్రమం లో భాగం గా ఈ రోజు పాలేరు నియోజకవర్గం తిరమలాయపాలెం మండలం పిండిప్రోలు లో నిర్వహించిన గడప గడప కు కాంగ్రెస్ గారెంటీ కార్డుల కార్యక్రమం లో భాగం గా మాధవి రెడ్డి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావటం ఖరారు అయిందని, అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లో తెలంగాణా తల్లి సోనియమ్మ ప్రకటించిన గారెంటీ కార్డు లోని ఆరు హామీలతో పాటు రైతు డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ రైతులకు ప్రకటించిన 9 హామీలను, యూత్ డిక్లరేషన్ లో శ్రీమతి ప్రియాంకా గాంధీ గారు ప్రకటించిన హామీలను, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే ప్రకటించిన అన్ని హామీలను అమలు చేస్తామని, మోడీ, కెసిఆర్ ల బూటకపు హామీలను నమ్మి మరోసారి మోసపోకుండా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ని అధికారం లోకి వచ్చేలా దీవించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శామకూరి శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నీరుడు లాజర్, తిరమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకుడు గుగులోత్ వీరన్న,ఉపసర్పంచ్ వెంకన్న, రావురి యాకయ్య, ఇతర మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# గడప గడపకూ పొంగులేటి ప్రసాద్ రెడ్డి దంపతులు

## తిరుమలాయపాలెం మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం

తిరుమలాయపాలెం, కెరటం న్యూస్



గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని ఆ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి దంపతులు తిరుమలాయపాలెం మండలంలోని మహ్మదాపురం గ్రామంలో మంగళవారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకూ తిరుగుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలు చేయబోయే సంక్షేమ పథకాలను కరపత్రాన్ని అందజేసి వివరించారు. వృద్ధులను, వికలాంగులను, మహిళలను, చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారం చేపట్టాక ఆ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని రాబోవు రెండు నెలల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారమని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలోని అన్ని ప్రధాన సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రామసహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, బెల్లం శ్రీను తదితరులు ఉన్నారు.